జాతీయ దిన పత్రిక

# తొలివెలుగు

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/

హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 35 13-2-2026 వెల: రూ.2/- పేజీలు: 06

విలేకరులు కావలెను
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..
www.epaper.tholivelugu.com
Contacts
తెలంగాణ
94911 34365
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.


# ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం

- పొలిటికల్ గవర్నెన్స్‌కు సీఎం శ్రీకారం
- శాసనసభ్యుల పనితీరుపై 360 డిగ్రీల్లో స్కానింగ్
- లోటుపాట్లను వివరిస్తూ.. పనితీరును విశ్లేషిస్తూ లోక్‌సభ నియోజకవర్గాల వారీగా విశ్లేషణ
- ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, ఇన్‌చార్జి మంత్రితో భేటీ
- మచిలీపట్నం ఎంపీ స్థానంతో శ్రీకారం
- పామర్రు, పెనమలూరు, గుడివాడ పనితీరుపై సంతృప్తి
- మచిలీపట్నం, గన్నవరం, పెడనలో మెరుగుపడాలి
- అవనిగడ్డలో ఎవరి దారి వారిదే.. దిద్దుకోవాలన్న సీఎం
- ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి పనితీరుపై పెదవివిరుపు



'కూటమి ఐక్యత పదిలంగా ఉండాలి. మళ్లీ మళ్లీ అధికారంలోకి రావాలి. అప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యం'... అని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చే ఎన్నికలపై ఇప్పుడే దృష్టి సారించారు. ఎమ్మెల్యేల లోటుపాట్లను గుర్తించి, వాటిని వారికి వివరించి... దిద్దుబాటను సూచిస్తున్నారు. అటు అధికారులతోనూ సమన్వయం సాధించేలా చర్యలు చేపట్టారు. 'పొలిటికల్ గవర్నెన్స్'లో భాగంగా పార్లమెంటు నియోజకవర్గాల వారీగా భేటీలకు శ్రీకారం చుట్టారు. ఆ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, ఇన్‌చార్జి మంత్రితో సమావేశాలు ప్రారంభించారు. ఇదేదో ఆషామాషీగా జరిగిన సమీక్ష కాదు. ఎమ్మెల్యేల పనితీరును ఆమూలాగ్రంవిశ్లేషించి వారి లోటుపాట్లను నిర్మొహమాటంగా చెబుతూ... వాటిని సరిదిద్దుకునేలా దీనిని రూపొందించారు. ఒక్కొక్కరి ప్రోగ్రెస్ రిపోర్టులను సిద్ధం చేశారు. గురువారం మచిలీపట్నం లోక్‌సభ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతో చంద్రబాబు భేటీ అయ్యారు. "గత ఏడాది నవంబరులో మీరు నియోజకవర్గంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించే కార్యక్రమమే చేపట్టలేదు. ఆ నెలలో మీరు అందుబాటులో ఉంది కేవలం 16 రోజులే. కార్యకర్తలు, నాయకుల మధ్య సమన్వయ లేమి స్పష్టంగా కనిపిస్తోంది. పనితీరు మరింత మెరుగుపరచుకోండి.. లేకుంటే కష్టం" అంటూ ఒక్కొక్కరి పనితీరును వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి ఏ మేరకు తీసుకెళ్తున్నారన్న వివరాలనూ దగ్గర పెట్టుకుని ప్రశ్నించారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరును ఆయన కూలంకషంగా వివరించి.. వారు ఎక్కడ పొరపాట్లు చేస్తున్నారు.. ఎక్కడ వెనుకబడి ఉన్నారో చెప్పారు. ఎమ్మెల్యేల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్టులను సీల్డ్ కవర్లలో వారికి అందజేశారు. పార్లమెంటు పరిధిలో ఏ ఎమ్మెల్యే పనితీరు బాగుందో.. కూటమి పార్టీలతో ఎమ్మెల్యేలు ఏ మేరకు సమన్వయంతో వ్యవహరిస్తున్నారో కూడా రిపోర్టుల్లో పేర్కొనడం గమనార్హం. "ఎమ్మెల్యేలందరూ కూటమి ధర్మాన్ని పాటించాలి. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి"

- మిగతా 2వ పేజీలో



# పుర తీర్పు నేడే

- ఉదయం 8 గంటలకే మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం
- తేలనున్న 12,993 మంది అభ్యర్థుల భవితవ్యం
- 3 నుంచి 8 రౌండ్లలో ఫలితాలు
- కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తుందా? బీఆర్ఎస్ పట్టునిలుపుకొనేనా? బీజేపీ నిలబడేనా?ఫలితాలపై సర్వత్రా ఆసక్తి

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసిన వేలాది మంది అభ్యర్థుల భవితవ్యం మరికొద్ది గంటల్లో తేలిపోనుంది. లోక్‌సభ ఎన్నికల తరువాత రాజకీయ పార్టీల గుర్తులపై జరిగిన ఈ ఎన్నికలను ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని తలపడ్డాయి. ఫలితాలు ఎలా ఉంటాయన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,996 వార్డులు, డివిజన్లలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 12,993 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఓటర్లు తమ ఓట్లను బ్యాలెట్ పేపర్లలో నిక్షిప్తం చేయగా, బ్యాలెట్ బాక్స్‌లను ఆయా ప్రాంతాల్లోని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.

- మిగతా 2వ పేజీలో

## మండలిలో మాటల యుద్ధం..

- బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!
- ఏపీ శాసనమండలిలో సంక్షేమ పథకాలపై తీవ్ర వాగ్వాదం
- ప్రభుత్వ వాదనలు అబద్ధమని, నిరూపిస్తే క్షమాపణ చెబుతానని బొత్స సవాల్
- బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి ప్రతిసవాల్
- అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం

2లో

# శంషాబాద్ నుంచే హైస్పీడ్ రైళ్లు!



- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- మూడు కారిడార్లను ఇక్కడి నుంచే ప్రారంభించండి
- ఎయిర్‌పోర్టు సమీపంలో 500 ఎకరాలు కేటాయిస్తాం
- భూసేకరణ చేపట్టి పనులు మొదలు పెట్టండి
- రక్షణ, పౌర విమానయాన శాఖ మంత్రులతోనూ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో ప్రకటించిన మూడు హైస్పీడ్ రైలు కారిడార్లను అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శంషాబాద్ నుంచే ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి.. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో 500 ఎకరాల స్థలం కేటాయిస్తామని తెలిపారు. 'హైదరాబాద్‌చెన్నై (778 కి.మీ.) కారిడార్ అమరావతి మీదుగా వెళుతుంది. అక్కడి నుంచి బందరు పోర్టుకు రైలు మార్గం మంజూరు చేస్తే, డ్రైపోర్టు నుంచి బందరు పోర్టుకు సరుకు రవాణా వేగవంతం అవుతుంది.

- మిగతా 2వ పేజీలో



## పాక్షికంగా ప్రభావం చూపిన సమ్మె

- సమ్మెలో కదంతొక్కిన 30 కోట్ల మంది కార్మికులు
- కార్మిక సంఘాల ఐక్య వేదిక ప్రకటన

2లో

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి: కవిత

- తెలంగాణ వచ్చినా ఉద్యమకారుల కుటుంబాలకు అన్యాయం జరిగిందన్న కవిత
- బడ్జెట్ లో ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్
- త్వరలోనే కొత్త రాజకీయా పార్టీ పెడతామని వెల్లడి



2లో



# ఆత్మీయ కలయిక - ఇల్లే వేదిక!..

- మంత్రి లోకేశ్ వినూత్న కార్యక్రమం.. ఎమ్మెల్యేలతో డిన్నర్ భేటీలు
- కుటుంబసమేతంగా ప్రజాప్రతినిధులకు తన నివాసంలో విందు
- మచిలీపట్నం పార్లమెంట్ నేతలతో తొలి సమావేశం
- సమస్యలపై చర్చ, వినతులపై నివేదిక అందజేత
- మహిళలకు మంగళగిరి పట్టుచీరలు బహూకరించిన లోకేశ్

2లో

## ఆత్మీయ కలయిక – ఇల్లే వేదిక!...

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ రాజకీయాల్లో ఒక సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రజాప్రతినిధులతో సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు, వారి నియోజకవర్గ సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు 'ఆత్మీయ కలయిక.. ఇల్లే వేదిక' పేరుతో డిన్నర్ సమావేశాలను ప్రారంభించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, గురువారం నుంచి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా తన నివాసానికే ఎమ్మెల్యేలను, వారి కుటుంబ సభ్యులను విందుకు ఆహ్వానిస్తున్నారు. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులతో జరిగింది. ఈ సందర్భంగా లోకేశ్ వారితో, వారి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఇది కేవలం విందుకే పరిమితం కాలేదు. నియోజకవర్గాల్లోని సమస్యలపై వారితో చర్చించి, గతంలో వారు ఇచ్చిన వినతుల తాజా పరిస్థితిని నివేదిక రూపంలో అందజేశారు. ఈ ఆత్మీయ కలయికకు వచ్చిన ఆడపడుచులకు లోకేశ్ మంగళగిరి పట్టుచీరలను బహూకరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే మార్చి 7వ తేదీ వరకు ఈ డిన్నర్ సమావేశాలు కొనసాగనున్నాయి. ప్రతిరోజూ ఒక జిల్లాకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు తమ కుటుంబాలతో కలిసి ఈ విందులో పాల్గొంటారు. మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేశారు. కూటమి ఐక్యత క్షేత్రస్థాయిలోనూ కొనసాగాలని, సభలో అంశాలపై పూర్తి సన్నద్ధతతో ఉండాలని హితవు పలికారు. తాను కూడా సుమారు 40 మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి పనితీరును సమీక్షిస్తానని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి: కవిత

కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని... కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత మాట్లాడుతూ... ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాబోయే బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి వంటివారు రేవంత్‌తో కలవడంతోనే తాము కాంగ్రెస్‌ను నమ్మామని... కానీ రెండున్నరేళ్లుగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. బడ్జెట్ లో హామీలకు సంబంధించిన నిర్ణయాలు లేకపోతే కోదండరామ్ ను ప్రశ్నిస్తామని హెచ్చరించారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. అది పక్కా రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అని స్పష్టం చేశారు. సహనశీలత లేకపోవడం, అహంకారం కారణంగానే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, భోళాత ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో తెలంగాణ బిడ్డలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్‌లో లేదా ట్యాంక్ బండ్‌పై పెట్టాలని అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రిని ఎన్నోసార్లు అభ్యర్థించినా సాధ్యం కాలేదని అన్నారు.

## పాక్షికంగా ప్రభావం చూపిన సమ్మె

న్యూఢిల్లీ: కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మికసంఘాలు గురువారం సమ్మె చేపట్టాయి. కార్మికులు, రైతులు, పలు రంగాల శ్రామికు లు కలిపి దేశవ్యాప్తంగా మొత్తంగా 30 కోట్ల మంది సమ్మెలో పాల్గొన్నారని కార్మిక సంఘాలు ప్రకటించాయి. అయితే సమ్మె ప్రభా వం దేశవ్యాప్తంగా పాక్షికంగానే కన్పించింది. దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ప్రజా రవాణా, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల రోజువారీ కార్యకలాపాలు యథాథతంగా కొనసాగాయి. కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే వేలాది మంది కార్మికుల భారీ నిరసన ప్రదర్శనలతో జనజీవనం కాస్తంత స్తంభించింది. ఒడిశా, కేరళ, తమిళనాడు, గోవా, జార్ఖండ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, హరియాణా, పంజాబ్ రాష్ట్రాల్లో సమ్మె ప్రభావం అత్యధికంగా కన్పించింది. చాలా రాష్టాల్లో కార్మిక సంఘాలు ఆయా పని ప్రాంతాలు, ఫ్యాక్టరీలు, కర్మాగారాల ప్రధాన ద్వారాల వద్ద ధర్నాకు దిగి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించాయి. వివాదాస్పద నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని కార్మికసంఘాలు డిమాండ్‌చేశాయి. ముసాయిదా విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు, సస్టేనబుల్ హార్నెసింగ్, అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా(శాంతి) చట్టాలను ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్‌చేశాయి. వీబీ జీ రాంజీ చట్టాన్ని పక్కనబెట్టి వెంటనే పాత ఎంజీనరేగా చట్టాన్ని యథాతథంగా పునరుద్ధరించాలని కోరాయి. సమ్మె కు సంఘీభావంగా పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు తమ కార్యాలయాలు, కర్మాగారాలకు ఆలస్యంగా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 600కుపైగా జిల్లాల్లో సమ్మె విజయవంతమైందని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లతోపాటు సంయుక్త కిసాన్ మోర్చాలు, వ్యవసాయ కార్మికుల సంఘాల సంయుక్త వేదిక గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ, ఏఐయూటీయూసీ, ఎస్ ఈడబ్ల్యూఏ, ఏఐసీసీటీయూ, ఎల్‌పీఎఫ్, యూటీయూసీ సంఘాలు ఈ సంయుక్త ఫో రమ్‌లో భాగస్వాములుగా ఉన్నాయి.



# శంషాబాద్ నుంచే హైస్పీడ్ రైళ్లు!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌బెంగళూరు (586 కి.మీ.), హైదరాబాద్‌పుణే (556 కి.మీ.) కారిడార్లను కూడా శంషాబాద్ నుంచే మొదలు పెడితే అది ట్రై జంక్షన్ అవుతుంది. ఈ మూడు కారిడార్లకు భూ సేకరణ వెంటనే చేపట్టి పనులు ప్రారంభించండి..'అని సీఎం కోరారు. బుధవారం ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి గురువారం పలువురు కేంద్ర మంత్రులతో వరుస భేటీలు నిర్వహించారు. మూసీ పునరుజ్జీవం, రైలు మార్గాల మంజూరు, విమానాశ్రయాల పనులు వేగవంతమే లక్ష్యంగా చర్చలు జరిపారు. కృష్ణావికారాబాద్ రైలు మార్గాన్ని పూర్తిగా కేంద్ర నిధులతో చేపట్టాల్సిందిగా రైల్వే మంత్రిని సీఎం కోరారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ వ్యయం మొత్తం తామే భరిస్తామని తెలిపారు. ఈ మార్గంలోని టేకల్‌కోడ్‌లో లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని.. సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా దానిని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నామని చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంతో పాటు కర్ణాటకలోని పలు సిమెంట్ పరిశ్రమలకు సమీపంలో కృష్ణా ప్రాంతం ఉందని..కొడంగల్, టేకల్‌కోడ్, దౌల్తాబాద్‌లను పారిశ్రామిక జోన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. సీఎం వినతులపై అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు హైదరాబాద్‌లోని ఈసా, మూసీ నదుల సంగమ స్థలిలో ప్రపంచస్థాయి విద్యా సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ కేంద్రంగా నిర్మించనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రావాల్సిందిగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. 1948లో జాతిపిత మహాత్మాగాంధీ చితాభస్మాన్ని నిమజ్జనం చేసిన బాపూఘాట్ వద్ద ఈ ప్రాజెక్టు చేపడుతున్నామని తెలిపారు. సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యాలతో పర్యావరణ హితంగా, స్వచ్ఛమైన నీటితో నది ప్రవహించేలా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 100 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. ఫిబ్రవరి నెలాఖరులో భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. మామునూరు విమానాశ్రయ పనులు ప్రారంభించండి రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌కు సమీపంలో నిర్మించనున్న మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడును సీఎం కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి అనుమతులు వెంటనే మంజూరు చేయాలని, విమానాశ్రయం ఏర్పాటుకు అదనంగా అవసరమైన 249.82 ఎకరాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కాగా మామునూరు ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను పంపిస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. వానాకాలం పంటకు (202526 సీజన్) సంబంధించి తాము అదనంగా సేకరించిన 18 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) ధాన్యాన్ని ఎఫ్‌సీఐ తీసుకునేలా ఆదేశించాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రల్హాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)


అని చంద్రబాబు వారికి స్పష్టం చేశారు. మచిలీపట్నం లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పామర్రు, పెనమలూరు, గుడివాడ నియోజకవర్గాల పనితీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. మచిలీపట్నం, గన్నవరం, పెడన సెగ్మెంట్ల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని మరింత మెరుగుపరచుకోవలసి ఉందని తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో కూటమి పార్టీల నడుమ సమన్వయం పూర్తిగా లోపించిందని, వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. అక్కడి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ టీడీపీ నుంచి జనసేనలోకి వెళ్లినా.. టీడీపీ వారిని కలుపుకొని వెళ్లడంలో అంత చొరవ చూపడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. 'గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం ఇన్నేళ్లు అధికారంలో ఉందంటే అక్కడ నాయకులు, కార్యకర్తలకు నడుమ సమన్వయం బాగుండడమే కారణం. మనం కూడా అదే తరహాలో ముందుకు వెళ్లాలి' అని సీఎం సూచించారు. కృష్ణా జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ జిల్లా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఆయన జిల్లాకు వచ్చేది కూడా తక్కువేనని చెప్పారు. ఇకపై ఆయన పద్ధతి మారాలని హెచ్చరించారు. 'ఎంతసేపూ విజయవాడ వచ్చి అక్కడ కూర్చోవడం కాదు.. మీరు ఇన్‌చార్జిగా ఉన్న జిల్లా పక్కనే ఉన్నా వెళ్లాలని లేకుంటే ఎలా' అని ప్రశ్నించారు. కలెక్టర్, ఎస్పీ ఎలా ఉన్నారంటూ ఎమ్మెల్యేలను ప్రశ్నించగా.. కలెక్టర్ పనితీరు బాగుందని ఎమ్మెల్యేలందరూ చెప్పారు. ఎస్పీ పనితీరుపై కొందరు ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. అన్నీ సరిదిద్దుతానని సీఎం హామీ ఇచ్చారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు తప్పులు చేయడం సహజమని, కానీ వాటి నుంచి పాఠాలు నేర్చుకుని.. పునరావృతం కాకుండా చూసుకోవాలని చంద్రబాబు సూచించారు. పామర్రు నియోజకవర్గంలో ఈ సీజన్‌లో ఎరువుల కృత్రిమ కొరత కారణంగా.. స్థానిక ఎమ్మెల్యేతోపాటు ప్రభుత్వమూ రైతుల నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. వచ్చే సీజన్‌లో ఈ పరిస్థితిని అధిగమించేందుకు ఇప్పటి నుంచే ఏమైనా ఆలోచన చేస్తున్నారా అని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాను, కృష్ణా జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించారు. ఈ సీజన్‌లో ఎరువులు అందుబాటులో ఉండి కూడా.. వాటిని అవసరమైన చోట అందుబాటులో ఉంచడంలో విఫలమై విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఈసారి గ్రామాల వారీగా ముందే వివరాలు తెప్పించుకుని.. ఎరువులు ముందే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## పుర తీర్పు నేడే

అక్కడ భద్రంగా ఉన్న బ్యాలెట్‌బాక్స్‌లను ఉదయం అభ్యర్థుల సమక్షంలో గట్టి బందోబస్తు మధ్య కౌంటింగ్ కేంద్రాలకు తరలిస్తారు. కౌంటింగ్ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. మొదట పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కిస్తారు. వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు ఎలా ఉండబోతుందన్నది ప్రజాతీర్పుతో వెల్లడికానుంది. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో మొత్తం 73.01 శాతం ఓట్లు పోలైన విషయం విదితమే. మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడమనేది అన్ని ప్రధాన పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల కావొస్తుండటంతో రాబోయే రెండున్నరేళ్లకు సంబంధించి పట్టణ ప్రజలు ఏవిధమైన తీర్పు ఇవ్వబోతున్నారనేది చర్చనీయాంశమైంది. అదేవిధంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలే సాధించిన బీఆర్ఎస్ అదే ఒరవడిని కొనసాగించి గణనీయమైన సంఖ్యలో స్థానాలు గెలుచుకుంటుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. లోక్‌సభ ఎన్నికల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల దాకా మంచి ప్రదర్శన కనబరిచినందున, పట్టణప్రాంతాల్లో పట్టు ఉందని భావిస్తున్న బీజేపీ అందుకు అనుగుణంగా ఫలితాలను సాధించగలదా అన్న చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో ఫలితాలు ఏ పార్టీకి అనుకూలంగా ఉంటాయి? ఎవరికి ప్రతికూలంగా ఉంటాయన్న వాడీవేడీ చర్చ జరుగుతోంది. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకోవడం ద్వారా తనపట్టు నిలుపుకోవాలని అధికార కాంగ్రెస్ యత్నిస్తుంటే.. బీఆర్ఎస్ మాత్రం పూర్వవైభవం కోసం ప్రయత్నిస్తోంది. మరోవైపు, వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు వీటిని నిచ్చెనగా వినియోగించుకోవాలన్న పట్టుదలతో బీజేపీ ఉంది. దీనికితోడు ఎంఐఎం తన పరిధిని విస్తరించుకునే దిశగా పావులు కదుపుతోంది. ఎన్నికల ఫలితాల తరువాత చైర్‌పర్సన్/ మేయర్ పదవులు దక్కించుకోవడానికి ఆయా పార్టీలు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. సీట్లు తగ్గే మున్సిపాలిటీల్లో గెలిచిన వారికి ఎరవేసే కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలనేలా పార్టీలు వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. 116 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించి మొత్తం 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని వెల్లడించారు. ఉదయం 8 గంటలకు బ్యాలెట్ ఓట్లను వార్డుల వారీగా ఒకచోట వేసి వాటిని కలిపిన తరువాత 25 బ్యాలెట్ పత్రాలను ఒక బండిల్‌గా చేస్తామని, ఆవిధంగా 40 బండిల్స్‌ను ఒకచోట చేరుస్తామన్నారు. ప్రతీ వెయ్యి ఓట్లకు ఒక రౌండ్‌గా లెక్కించనున్నారు. మున్సిపాలిటీల్లో మూడు నాలుగు రౌండ్లలో వార్డు ఫలితం తెలుతుందని, అదే కార్పొరేషన్లలో అధికంగా ఓట్లు ఉన్నందున అక్కడ ఏడెనిమిది రౌండ్లకు వెళ్లే అవకాశం ఉందని ఎన్నికల కమిషన్ చెప్పింది.

# మండలిలో మాటల యుద్ధం..

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు గురువారం అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదాలతో దద్దరిల్లాయి. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో సభా వాతావరణం వేడెక్కింది. గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20,000 ఇచ్చినట్లు చెప్పడం పూర్తిగా అవాస్తవమని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పింది నిజమని నిరూపిస్తే తాను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే క్రమంలో 'వసతి దీవెన' నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని, ప్రైవేటు ఆసుపత్రులు 'ఆరోగ్యశ్రీ'ని నిరాకరిస్తున్నాయని, 'తల్లికి వందనం' సక్రమంగా అందడం లేదని విమర్శించారు. ద"మేం సభను తప్పుదోవ పట్టించడం లేదు. అధికార పక్షం మా ఆరోపణలు తప్పని రుజువు చేస్తే, మా మాటలు వెనక్కి తీసుకుని సారీ చెబుతాం" అని బొత్స స్పష్టం చేశారు. అలాగే గత 19 నెలల్లో 60 ఏళ్లు నిండిన వారికి ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని, తాము పెట్టిన అర్హత నిబంధనలను ఏమైనా మార్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బొత్స ఆరోపణలకు మంత్రి కొలుసు పార్థసారథి అంతే దీటుగా స్పందించారు. బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు నియోజకవర్గాలు, జిల్లాల వారీగా పంపిణీ చేసినట్లు పత్రాలతో సహా నిరూపిస్తామని, ఒకవేళ రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రతిసవాల్ విసిరారు. 'అన్నదాత సుఖీభవ' కింద 48 లక్షల మందికి లబ్ధి చేకూరితే, "ఒక్కరికీ పడలేదు" అనడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. "నేను ఛాలెంజ్ చేస్తున్నా. రండి చెక్ చేద్దాం" అంటూ బొత్సను చర్చకు ఆహ్వానించారు. ఈ చర్చలో పింఛన్ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో ఒక్క పింఛనూ తొలగించలేదని స్పష్టం చేశారు. 4.7 లక్షల మరణాల కారణంగా 2.7 లక్షల పింఛన్లు ఆగిపోయాయని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63.2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరణ ఇచ్చారు. మొత్తం మీద, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇరుపక్షాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో మండలిలో రాజకీయ వేడి కొనసాగుతోంది.





## ఉద్యమకారులను విస్మరిస్తే ఉద్యమమే..!

**- హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటే.. జీవో ఇచ్చే వరకు వదిలేది లేదు: క్రిస్టఫర్**

**వలిగొండ, ఫిబ్రవరి 12 (తొలివెలుగు):** తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని మలిదశ ఉద్యమకారుడు, టీయూ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ హెచ్చరించారు. గురువారం వలిగొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉద్యమ కారులను పూర్తిగా విస్మరించిందన్నారు. అందుకే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, ఆ నమ్మకంతోనే ఉద్యమకారులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఉద్యమకారుల సమస్యలను పట్టించుకోకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు తక్షణమే జీవో జారీ చేయాలని డిమాండ్ చేస్తూ, జీవో విడుదలయ్యే వరకు పోరాటాన్ని విరమించబోమని క్రిస్టఫర్ స్పష్టం చేశారు. ఉద్యమకారుల సహనాన్ని ప్రభుత్వం పరీక్షించవద్దని ఆయన హెచ్చరించారు.

## కేంద్రంపై కార్మికుల జంగ్.. చౌటుప్పల్‌లో భారీ ర్యాలీ!

- బానిస బతుకులు మాకొద్దు.. హక్కుల పోరు తప్పదు
- ఈపీఎఫ్, ఈఎస్ఐలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం
- కార్మికుల ఆవేదన.. రోడ్డెక్కిన శ్రామిక లోకం
- స్తంభించిన చౌటుప్పల్.. నినాదాలతో దద్దరిల్లిన బస్టాండ్ సెంటర్





**చౌటుప్పల్, ఫిబ్రవరి 12 (తొలివెలుగు):** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం చౌటుప్పల్ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక వర్గం భారీ ర్యాలీ నిర్వహించింది. రంగన్న భవనం నుంచి జెండాలు చేతబట్టి బయలుదేరిన కార్మికులు తంగడపల్లి రోడ్డులోని పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకుని నినాదాలతో ప్రాంతాన్ని దద్దరిల్లేలా చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, 12 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఆర్డీఓ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూల నందీశ్వర్ అధ్యక్షత వహించారు. ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎండి. పాషా మాట్లాడుతూ.. కార్మికులు అనేక దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం కార్మిక వర్గానికి తీరని అన్యాయమని విమర్శించారు. 12 గంటల పని విధానం అమలు చేయాలన్న ప్రయత్నం కార్మికుల హక్కులు, గౌరవాన్ని హరించడమేనని అన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి సామాజిక భద్రతా పథకాలను బలహీనపరుస్తూ కార్మికులను అసురక్షిత స్థితికి నెట్టుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని రక్షించేందుకు, కార్మికుల గౌరవాన్ని పునరుద్ధరించేందుకు ఈ సమ్మె జరుగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు చీమకండ్ల శ్రీరాములు, కల్వకుంట్ల శివకుమార్, జొన్నగంటి దేవయ్య, కల్లుగీత కార్మికుల సంఘం అధ్యక్షులు రాగిరు కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు ఆకుల ధర్మయ్య, గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంద్ర శీను, మండల కార్యదర్శి గుడ్డేటి పాపయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బోయ యాదయ్య, ఎలవర్తి నరసింహ, బందెల ఈశ్వర్, ఉబ్బు మారమ్మ, మేకల శ్రీశైలం, చప్పిడి లక్ష్మారెడ్డి, చెక్క ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ పారదర్శకంగా సాగాలి

- కౌంటింగ్ కేంద్రాల్లో గోప్యత తప్పనిసరి
- తొలుత పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు
- నిబంధనల ప్రకారం ప్రక్రియ పూర్తి చేయాలి
- ప్రతి ఓటును ఏజెంట్లకు చూపించాల్సిందే
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 12 (తొలివెలుగు):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియను సంబంధిత అధికారులు, సిబ్బంది అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ విధానంపై అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కౌంటింగ్ ప్రక్రియ అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రాథమిక మరియు వివరనాత్మక కౌంటింగ్ నిర్వహించాలని సూచించారు. రూల్56 ప్రకారం ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించాలని, యాక్ట్212 ప్రకారం కౌంటింగ్ కేంద్రాల్లో గోప్యత (సీక్రెసీ)ను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి బ్యాలెట్ పేపర్‌ను కౌంటింగ్ ఏజెంట్లకు స్పష్టంగా చూపిన అనంతరం సక్రమంగా పీజియన్ హోల్ ట్రేలో వేయాలని, ఎక్కడా సందేహాలకు తావులేకుండా కౌంటింగ్ పూర్తి పారదర్శకతతో జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. కౌంటింగ్ సిబ్బందికి పలు కీలక సూచనలు, సలహాలు జారీ చేశారు. ప్రతి కౌంటింగ్ టేబుల్‌కు ఒక సూపర్వైజర్‌తో పాటు ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక నిబంధనల ప్రకారం కౌంటింగ్ నిర్వహించి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డీపీఓ విష్ణువర్ధన్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం

- ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు
- 25 బ్యాలెట్ల చొప్పున బండిల్స్
- ఒక్కో రౌండ్‌కు వెయ్యి ఓట్ల లెక్కింపు
- ఒకేసారి అన్ని వార్డుల ఓట్ల లెక్కింపు
- నల్లగొండ, మిర్యాలగూడల్లో మధ్యాహ్నం 1 గంట లోపు
- మిగతా మున్సిపాలిటీల్లో ఉదయం 11 గంటల వరకే పూర్తి
- నల్లగొండలో రెండు, మిర్యాలగూడలో ఒక లెక్కింపు కేంద్రం



**నల్లగొండ (తొలివెలుగు):** మున్సిపల్ ఎన్నికల పోరులో కీలకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నేడు జరగనుంది. జిల్లాలో నల్లగొండ కార్పొరేషన్‌తో పాటు 6 మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం ఒంటి గంట లోపే నల్లగొండ కార్పొరేషన్‌తో పాటు అన్ని మున్సిపాలిటీల లెక్కింపు పూర్తవుతుందని అంచనా. అన్ని చోట్ల అన్నివార్డులకు ఒకేసారి కౌంటింగ్ చేపట్టనున్నారు. దీంతో అన్ని వార్డుల ఫలితాలు అరగంట అటుఇటుగా వెల్లడికానున్నాయి. చిన్న మున్సిపాలిటీల్లో కొన్ని వార్డుల్లో ఐదారువందల ఓట్లే పోల్ కావడంతో ఇవి పది గంట లోపే వెల్లడికావొచ్చని అధికారులు భావిస్తున్నారు. పట్టణ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారనే సంగతి నేడు తేలనుంది. ఈనెల 11న పోలింగ్ జరగ్గా.. నేడు ఓట్ల లెక్కింపు జరగనుంది. మొత్తం 162 వార్డులు ఉండగా.. హాలియాలో ఒక వార్డు ఏకగ్రీవమైంది. మిగిలిన 161 వార్డుల ఫలితం నేడు తేలనుంది. నల్లగొండలో ఆర్జాలబావి సమీపంలోని స్టేట్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ గొడౌన్‌లో నల్లగొండ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు జరుగనుంది. మిర్యాలగూడలో అవంతీపురం సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్యాలగూడ, హాలి యా, నందికొండ మున్సిపల్ ఓట్లను లెక్కిస్తారు. ఇక నల్లగొండలోని సాగర్ రూట్‌లోని పాత స్వామి రామానందతీర్థ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో దేవరకొం డ, చండూరు, చిట్యాల మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు జరగనుంది. అన్నిచోట్ల పటిష్ట భద్రత మధ్య ఇప్పటికే సిద్ధం చేసిన కౌంటింగ్ హాళ్లలో లెక్కింపు కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కౌంటింగ్ సిబ్బంది 6 గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకుంటారు. కౌంటింగ్ పాస్‌లు ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది, మీడియా ప్రతినిధులను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం 8గంటలకు ముందుగా స్ట్రాంగ్ రూమ్స్ ఓపెన్ చేసి పోస్టల్ బ్యాలెట్లను కౌంటింగ్ కోసం వార్డుల వారీగా ఏర్పాటు చేసిన టేబుళ్ల మీదకు చేరుస్తారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తయ్యాక అసలు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. అప్పుడు ఆయా వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్‌లను ఒక్కొక్కటి చొప్పున ఓపెన్ చేస్తారు. వాటిల్లోని బ్యాలెట్ పేపర్లను టేబుళ్లపై పేర్చి ముందుగా 25 బ్యాలెట్లను ఒక బండిల్ చొప్పున కట్టలుగా విభజిస్తారు. వీటన్నింటినీ ఆ టేబుల్ వద్ద ఏర్పాటు చేసిన డ్రమ్ముల్లో వేస్తారు. ఒక్కో రౌండ్‌లో వెయ్యి ఓట్లు లెక్కించేలా 40 బండిల్స్‌ను ఒక్కో టేబుల్‌కు పంచుతారు. ఇలా ఓట్లన్నీ లెక్కిస్తారు. అయితే నల్లగొండ, మిర్యాలగూడలో మాత్రమే ఒక్కో వార్డులో పోలైన ఓట్లను బట్టి రెండు నుంచి మూడు రౌండ్స్‌లో ఓట్ల లెక్కింపు కానుంది. దేవరకొండలో రెండు రౌండ్లు, మిగతా చోట్ల ఒక్కో రౌండ్(వెయ్యి లోపే ఉంటాయి కాబట్టి)లో లెక్కింపు పూర్తి అవుతుందని అధికారులు వెల్లడించారు. గత ఎన్నికల్లో నల్లగొండ, మిర్యాలగూడకు సంబంధించి 16 టేబుళ్లను ఏర్పాటు చేసి ఒక్కో రౌండ్‌లో 16వార్డుల ఓట్ల లెక్కింపు చేపట్టారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

- 26 పంచాయతీల రికార్డుల పరిశీలన
- అక్రమాలకు తావులేకుండా నిధులు వెచ్చించాలి
- అదనపు డీఆర్‌డీఓ సురేష్





**చౌటుప్పల్, ఫిబ్రవరి 12 (తొలివెలుగు):** చౌటుప్పల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్) 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి పి. సురేష్ ప్రిసైడింగ్ అధికారిగా హాజరై మండలంలోని 26 గ్రామ పంచాయతీలలో 20242025 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులు, జరిగిన ఖర్చులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందం సమర్పించిన నివేదికల ఆధారంగా పనుల్లో గుర్తించిన లోపాలు, రికార్డుల నిర్వహణలో ఉన్న తేడాలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని, అక్రమాలకు తావులేకుండా ప్రజా ధనం ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్ కుమార్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఆదిత్య, ఏపీఓ ఈశ్వరయ్య, ఈసీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

- దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వలిగొండలో సీఐటీయూ ర్యాలీ, రాస్తారోకో

**వలిగొండ, ఫిబ్రవరి 12 (తొలివెలుగు):** పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ కార్మికుల శ్రమను దోచుకునే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం వలిగొండ మండల కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ.. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికులు స్వాతంత్ర్యానికి ముందే సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 2019లో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ కోడ్ల అమలును వ్యతిరేకిస్తూ గత ఆరు సంవత్సరాలుగా సీఐటీయూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి సమ్మెలు, ఉద్యమాలు నిర్వహించడంతో వాటి అమలు నిలిచిపోయిందన్నారు. అయితే కరోనా కాలాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వం దొంగచాటుగా ఈ కోడ్లను అమలు చేయడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. ఇప్పటివరకు ఏడు మంది కార్మికులు ఉన్నా సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు ఉండగా, కొత్త లేబర్ కోడ్ల వల్ల కనీసం 100 మంది కార్మికులు ఉంటేనే సంఘం పెట్టుకునే పరిస్థితి తీసుకువచ్చారని తెలిపారు. దీంతో కార్మికులు యజమానుల చెప్పుచేతల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందన్నారు. వేతనాలు పెంచాలని అడిగే హక్కు లేకుండా, యజమాని ఇష్టానుసారంగా వేతనం నిర్ణయిస్తే అంగీకరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. యజమానులు తమ ఇష్టానుసారంగా కార్మికులను నియమించుకోవడం, తొలగించుకునే హక్కును కూడా ఈ కోడ్ల ద్వారా కల్పించారని, ఇది పూర్తిగా పెట్టుబడిదారులు, భూస్వాములకు అనుకూలమైన విధానమని విమర్శించారు. లేబర్ కోడ్లు పూర్తిగా రద్దయ్యే వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య మాట్లాడుతూ, యూపీఏ2 ప్రభుత్వ హయాంలో వామపక్ష ఎంపీలు తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తూ, నిధులను 90 శాతం నుంచి 40 శాతానికి తగ్గించారని విమర్శించారు. అలాగే విద్యుత్ సవరణ చట్టం ద్వారా విద్యుత్ రంగాన్ని మొబైల్ రీచార్జ్ తరహాలో మార్చే ప్రయత్నం జరుగుతోందని, దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొండే నరసింహ, హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జర్నీ జంగయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కందడి సత్తిరెడ్డి, చేరిక శ్రీశైలం రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కౌడే సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండే కిష్టయ్య, ఐద్వా మండల అధ్యక్షకార్యదర్శులు ఇందిరా, రాజమణి, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా నాయకులు నానాచర్ల రమేష్, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుట్టలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**యాదగిరిగుట్ట, (తొలివెలుగు):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అనుబంధంగా కొనసాగుతున్న శ్రీపర్వతవర్ధినీ సమేత శ్రీరామలింగేశ్వరస్వామి ప్రధానాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలకు శివాలయ ప్రధానార్చకులు, ప్రధాన పూజారులు గురువారం శ్రీకారం చుట్టారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు ఆలయంలో ఉదయం 11.30 గంటలకు స్వస్తివాచనం నిర్వహించారు. విశ్వశాంత్యర్థం ఈ వేడుక నిర్వహిస్తారు. స్వస్తివాచనంతో లోకంలోని సర్వవిఘ్నాలు, సర్వవిధ దోషాలు తొలగి ఈశ్వరానుగ్రహం కలగాలని, శైవాగమ సాంప్రదాయ రీతిలో ఈ వేడుక జరిపించారు. అనంతరం విఘ్వేశ్వర ఆరాధన జరిపించారు. శుద్ధమైన, పవిత్రమైన జలంతో వేదమంత్ర పఠనంతో పూజ ద్రవ్యాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రోక్షణ గావించి శుద్ధి పుణ్యాహవచన కార్యక్రమం చేపట్టారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రక్షా బంధనాలకు శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించి, పార్వతీపరమేశ్వరులకు ధరింపజేసి,అనంతరం ఉత్సవాలు పరమేశ్వర అనుగ్రహంతో సక్రమంగా జరగాలని ఆలయ ఈవో భవానీ శంకర్, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, యాజ్ఞీకులు, ఆలయ అర్చకులు, భక్తులను రక్షబంధనాలను ధరింపజేశారు. మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా సాయంత్రం పారాయణీకులచే నమక, చమక పారాయణాలు, మంత్రపుష్ప పఠనం, అంకురారోపణం, సోమకుంభ, కలశ స్థాపన, దేవతారాధన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో భవానీ శంకర్, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, శివాలయం ప్రధాన పూజారి గౌరిభట్ల సత్యనారాయణ శర్మ, శివాలయ ప్రధానార్చకులు గౌరిభట్ల నరసింహ్మరాముల శర్మ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. నేడు దేవతాహ్వానం.. ఉత్సవాల్లో భాగంగా అనుంబంధ పర్వతవర్ధినీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజ పటారోహణం, భేరీ పూజ దేవతాహ్వానం, అగ్ని ప్రతిష్ఠ వంటి పూజలు జరుగనున్నాయి.

# ఖానామెట్ లో హైడ్రా కూల్చివేతలు...

**మాదాపూర్ (తొలివెలుగు):** హైడ్రా కూల్చివేతలతో మాదాపూర్ లో ఖానామెట్లో సర్వే నెంబర్ 55 లో ఉద్రిక్తత నెలకొంది. ఈ సర్వే నెంబర్ లో 11 ఎకరాల్లోని అర్ధనారీశ్వర స్వామి ఆలయం కొనసాగిస్తున్న షాపులను గురువారం హైడ్రా అధికారులు తొలగించారు. ఈ నేపథ్యంలో తాము అధికార పార్టీలో ఉన్నప్పటికి ఖాళీ చేసేందుకు కాస్త సమయం అడిగినా అధికారులు వినకుండా కోర్టు నుండి స్టేటస్ కో ఉన్నప్పటికి ముందస్తుగా ఎటువంటి నోటీసులను ఇవ్వకుండానే కూల్చివేతలు చేశారని స్థానికులు హైడ్రా తీరును ఖండిస్తు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమంగా వ్యాపార సముదాయాలను నిర్వహించడంతో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. దీంతో స్థానిక గుడి పూజారులు, ఆలయ కమిటీ చైర్మెన్ మహిపాల్ యాదవ్ తో పాటు స్థానిక వ్యాపారులు అడ్డుకున్నారు. ఖానామెట్ లో ని మొండికుంట ప్రక్కనే ఉన్న సర్వే నెంబర్ 55లో ఉన్న 11 ఎకరాల ప్రభుత్వ భూమిపై ఆక్రమణలను తొలగించడంతో సుమారు రూ.2200 కోట్ల ప్రభుత్వ ఆస్తిని కాపాడినట్లు అధికారులు తెలిపారు. ఇందులో పదుల సంఖ్యలో అక్రమంగా వెలిసిన షెడ్లను, షాపులను అధికారులు తొలగించారు. ఇందులో ఐరన్ షెడ్లు, ఎరన్ స్టీల్ దుకాణాలు వంటి వాటిని కూల్చివేశారు. షాపుల ద్వారా నెలకు లక్షల్లో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని ఆలయాన్ని హద్దుగా చూపించి ఆక్రమణలు చేసినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 55 గల ప్రభుత్వ భూమిపై జనవరి 31న రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఎన్ఆర్ఎస్సి శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఆక్రమణలను గుర్తించినట్లు తెలిపారు. ఇందులో కబ్జా చేసిన వారికి ముందస్తుగానే సమాచారం అందించి గడువు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఆలయ కమిటీ చైర్మెన్ మహిపాల్ యాదవ్ స్థానికులతో హైడ్రాకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. 1961లో 92 కింద పట్టా కొనుగోలు చేశాం 1981లో మా తాత సందయ్య పేరుతో 9జి కింద పట్టా కొనుగోలు చేశామని ఆలయ కమిటీ చైర్మెన్ మహిపాల్ యాదవ్ అన్నారు. 2010లో నా పేరు పైన ముటేషన్ చేసినప్పటికి ఇప్పుడు హైడ్రా వాళ్ళు వచ్చి ప్రభుత్వ భూమి అంటు వచ్చి ఏండ్ల నుండి బ్రతుకుదెరువు సాగిస్తున్న మాపై పోలీసుల బందోబస్తుతో దౌర్జన్యానికి దిగారు. కొన్ని రోజుల క్రితం తులసీ రాం అనే వ్యక్తి వెనకాల ఉన్న చెరువుకు దారి కావాలని ఫిర్యాదు చేశాడు. దీంతో కోర్టును ఆశ్రయించి స్టేటస్ కో తెచ్చుకోవడం జరిగింది. ఆ నాడే చెరువు విస్తీర్ణం 8 ఎకరాల్లో ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. హైడ్రా అధికారులు ఇప్పుడు ప్రభుత్వ భూమి అంటు మాపై దైర్జన్యానికి పాల్పడి మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేయడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుండి స్టేటస్ కో కొనసాగుతు వచ్చిందని, 2020లో కాంగ్రెస్ పార్టీ తరుపున కార్పొరేటర్ పోటీ చేశానని, పార్టీ కొరకు ఎంతో కష్ట పడి పనిచేశానని, నేను చేసిన సేవలను పార్టీ గుర్తించకుండా ప్రభుత్వం నాకు ఇస్తున్న బహుమానం ఇదేనా అని ఎద్దేవ చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో పాటు పిసిసి ప్రెసిడెంట్ అందరికి ఫోన్ చేశానని, అయిన కాని ఎవరు స్పందించకపోవడం తీవ్ర బాధని మిగిల్చిందని చెప్పారు. ఒక సామాన్య కార్యకర్త పరిస్థితే ఇంత దారుణంగా ఉంటే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించాడు. మేము కబ్జా చేసిన భూమి కాదని, మా తాత 1961లో 9జీ పట్టా కింద కొన్న భూమి అని అన్నారు.



# వరుస దొంగతనాలకు పాల్పడిన గజదొంగ అరెస్టు



**ఆదిలాబాద్ (తొలివెలుగు):** స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం లో ఏర్పా టుచేసిన మీడియా సమావేశం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ వివరాలను వెల్లడి స్తూ,ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతు న్న రాత్రి దొంగతనాల 7 కేసు లను ఛేదిస్తూ పోలీసులు గజ దొంగను అరెస్టు చేసినట్లు తెలి పారు.నిందితుడు టేకం రామా రావు ఏ తుకారం (40), తండ్రి ఆనందరావు, నాగాపూర్ గ్రామం, ధంతన పల్లి గ్రామ పం చాయితీ, ఉట్నూర్ మండలా నికి చెందినవాడని తెలిపారు. ఇప్పటివరకు నిందితుడిపై మొ త్తం 36 కేసులు నమోదై ఉండ గా, కరీంనగర్, సిద్ది పేట్ ప్రాం తాల్లో దొంగతనాలు చేసినం దుకు గతంలో రెండు సంవత్స రాల జైలు శిక్ష అనుభవించి జ నవరి నెల 6న విడుదలైన అ నంతరం మళ్లీ ఉట్నూర్ మండ లంలో వరుసగా ఇళ్లలో దొంగ తనాలకు పాల్పడినట్లు పేర్కొ న్నారు.ఉట్నూర్ మండల పరి ధిలో క్రైమ్ నెంబర్లు 12/26, 15/26, 16/26, 17/26, 21/ 26, 29/26, 31/26గా మొత్తం ఏడు రాత్రి దొంగతన కేసులు న మోదయ్యాయి. గత నెల 6న విడుదలైన క్షణం నుండి మంచి ర్యాలలో స్కూటీ దొంగతనం చే సి ఉట్నూరుకు వచ్చి, ఊరు శి వారులో పాడుబడ్డ ఇళ్లలో, ని ర్మాణం జరుగుతున్న ఇళ్లలో ని వాసం ఉంటూ, రాత్రి సమయా లలో దొంగతనాలకు పాల్పడి నట్లు విచారణలో వెల్లడైంది. ఈరోజు ఉదయం దొంగిలించిన బంగారం, వెండి సామాగ్రితో మంచిర్యాల వైపు పారిపోతుం డగా కొత్తగూడ ఫారెస్ట్ చెక్పో స్ట్ వద్ద పోలీసులు అప్రమత్తం గా ఉండి నిందితుడిని పట్టుకు న్నట్లు ఎస్పీ వివరించారు. ఉ ట్నూర్ పోలీస్ స్టేషన్లో నమో దైన కేసులపై పూర్తి వివరాలను తెలియజేస్తూ జిల్లా ఎస్పీ విలే కరుల సమావేశం ఏర్పాటు చేశారు.

**స్వాధీనం చేసుకున్న ఆభరణాలు:**

3 వెండి కడియాలు 7 తు లాలు,1 బంగారు హారం 5 తులాలు, 6 బంగారు ఉంగరా లు 2.4 తులాలు, 2 జతల బంగారు కమ్మలు 1తులం,1 జత బంగారు మాటీలు 0.5 తులం,1 బంగారు చైన్ 2.5 తులాలు,2 జతల వెండి పట్టీ లు 13 తులాలు,మొత్తం 11.4 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం చేసు కున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమా ట్లాడుతూ ప్రతి ఒక్కరు సీసీ టీ వీ కెమెరాలను ఏర్పాటు చేసు కునే విధంగా కృషి చేయాలని, గ్రామాలలో పట్టణాలలో వీధు లలో ప్రత్యేకంగా సిసి టీవీ కెమె రాలను ఏర్పాటు చేసుకున్న స మయంలో దొంగతనాలు జరగ కుండా ఉంటాయని, ఒకవేళ జరిగినప్పుడు వాటిని ఛేదించ డంలో ఉపయోగపడతాయని తెలిపారు. పట్టణంలో జిల్లా పోలీస్ శాఖ వివిధ రకాల స్వ చ్ఛంద సంస్థల ద్వారా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే వి ధంగా కృషి చేస్తుందని తెలిపా రు. దొంగతనం జరిగిన ప్రదేశం లో క్లూస్ టీం, (డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ యూనిట్) వచ్చేంతవరకు సంఘటన స్థలం యజమానులు, కుటుంబ స భ్యులు, మిత్రులు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలి పారు. జిల్లాలో పటిష్టమైన క్లూ స్ టీం వ్యవస్థ విధులను నిర్వ ర్తిస్తుందని తెలిపారు. దొంగ త నాలను అరికట్టడానికి ఊర్లకు వెళ్లే సమయంలో యజమాను లు ప్రజలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ని సంప్రదించి తమ వివ రాలను పొందు పరచాలని, రా త్రి పెట్రోలింగ్ సమయాల్లో పో లీసులు సంచరిస్తూ అప్రమత్త తో ఉంటారని తెలిపారు. పెద్ద పెద్ద తాళాలు బయటకు కని పించే విధంగా వేసి, దొంగలకు అవకాశాలు ఇవ్వవద్దని తెలి పారు.ఈ కార్యక్రమంలో ఉ ట్నూర్ సీఐ ఎం. ప్రసాద్, ఎస్సై గుంపుల విజయ్, పోలీస్ సి బ్బంది ఆర్ శ్యామ్ రావు, బి నరేష్, ఐ సుధాకర్ రెడ్డి పాల్గొ న్నారు.

# నేడే బల్దియా బాస్‌ల భవితవ్యం

**క్యాంపులకు తరలిన ప్రధాన పార్టీల అభ్యర్థులు**

**పార్టీల వైపు కన్నేసి టచ్ లో స్వతంత్ర అభ్యర్థులు**



**ఆదిలాబాద్ (తొలివెలుగు):** ఇటీవల జరిగిన పుర పోరు కు నేడు తెర పడనుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన పని మున్సిపాలిటీలకు ఒక మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. ఓట్ల లెక్కింపుకు అధికారులు ఏర్పా ట్లు పూర్తి చేశారు. పోలీసులు సైతం గట్టి బందోబస్తు ఏర్పా టు చేశారు. ఓట్ల లెక్కింపు ప్ర క్రియను స్థానిక మున్సిపాలి టీ ప్రాంతాలలోనే ఏర్పాట్లు చేశా రు. ఈ ఎన్నికల్లో గెలుపు తమదేనంటూ ఎవరి ధీమా వారు వ్యక్తపరుస్తూనే ఉన్నారు అయినప్పటికీ ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి వారి క్యాంపు లకు తరలి వెళ్లారు ఇతర పా ర్టీలవైపు తొంగి చూడకుండా పార్టీ అధిష్టానం ల ఆదేశాల మేరకు ఇన్చార్జీలు ఇటీవల పోటీలో ఉన్న అభ్యర్థులంద రినీ దూర ప్రాంతాలకు తర లించారు. విహారయాత్రలకు ఇతర ప్రాంతాలకు తరలించా రు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ లకు చెందిన నేతలు స్వతంత్రులకు గాలం వేస్తున్నారు తమకు మ్యాజిక్ ఫిగర్ దొరకనట్లయితే స్వతం త్రులకు గాలం వేయాలని ముందుగానే ఆలోచించుకొని కొందరు స్వాతంత్రులు ఇప్పటి కే టచ్ లో ఉంచుకున్నారు. ఈ సారి బల్దియా పోరు రసవత్త రంగా జరిగింది. నేతలు పోటా పోటీగా ప్రచారం నిర్వహించా రు. టికెట్లు లభించని నేత లు రెబల్స్ గా రంగంలోకి దిగి పా ర్టీలకు చుక్కలు చూపించారు. ఈసారి బల్దియాలో స్వతంత్ర అభ్యర్థులు కూడా పె ద్ద ఎత్తున రంగంలోకి దిగారు. గడప గడ పకు,ఇంటింటి కి వెళ్లి ప్రచారం నిర్వహించారు. గెలుపు కోసం చెమటోడ్చారు. నిద్రాహారాలు మాని విస్తృత ప్రచారం నిర్వ హించారు. ఈ సారి అన్ని పార్టీ లు కూడా మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడంతో పెద్ద ఎత్తున మహిళలు కూడా రం గంలోకి దిగి తమ సత్తాచాటేం దుకు పోటీ పడ్డారు. స్వ తంత్ర అభ్యర్థులు, పార్టీల రెబల్స్ అ భ్యర్థులు తమ తమ సత్తా చా టు కునేందుకు పెద్ద ఎత్తున ప్ర చారాన్ని నిర్వహించారు. టికె ట్లు ఇవ్వని పార్టీలకు తగిన బుద్ధి చెబుతామంటూ సవాల్ విసిరి, గెలిచి చూపిస్తామని ప్ర తిన బూని బరిలో నిలిచారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10 మున్సిపాలిటీలకు, ఒక కా ర్పొరేషన్ కు ఈ ఎన్నికలు జరి గాయి. మొదట పోటా పోటీ గా తమ నామినేషన్లు దాఖ లు చేసిన నేతలు ఆ తర్వాత మె ల్లిమెల్లిగా టికెట్లు దక్కక పో వడంతో పోటీ నుంచి అనేక మంది తప్పుకున్నారు. ఎన్నిక ల్లో పోటీ చేయడం ఖర్చుతో కూడుకున్నదని భావించి కొంద రు, పార్టీ పెద్దల బుజ్జగింపుల తో మరికొందరు, అనేక మంది పోటీలో నుంచి తప్పుకున్నా రు. అయినప్పటికీ కొందరు మొండిగా రెబల్స్ గా నిలిచా రు. అదిలాబాద్ బల్దియాలో దాదాపు 49 వార్డు ల స్థానాల కు గాను 314 మంది అభ్యర్థు లు పోటీ పడ్డారు. కాంగ్రెస్, బి జెపి, బిఆర్ఎస్ పార్టీలు 49 వార్డులకు గాను49 మంది చొ ప్పున అభ్యర్థులను రంగంలోకి దింపగా ఇతర పార్టీలకు చెంది న 65 మంది అభ్యర్థులు కూ డా రంగంలో ఉన్నారు. ఇదిలా ఉండగా అదిలాబాద్ బల్దియా లో స్వతంత్ర అభ్యర్థులు కూ డా పెద్ద ఎత్తున రంగంలో కి దిగారు. దాదాపు 93 మందిస్వ తంత్ర అభ్యర్థులు 49 స్థానాల్లో పోటీ పడ్డారు. ఇదిలా ఉండగా నిర్మల్ జిల్లాలో ఉన్న మూడు మున్సి పాలిటీలలో కూడా పోటా పోటీగా అభ్యర్థులు రం గంలోకి దిగారు. నిర్మల్ ము న్సిపాలిటీకి నిర్మల్ లో 42 వా ర్డుల స్థానాలకు గాను బి ఆర్ ఎస్ పార్టీ 36 స్థానాల్లో, బిజెపి 42, కాంగ్రెస్ పార్టీ 42 మంది చొప్పున అభ్యర్థులను రంగం లోకి దింపగా, ఇతరులు 35 మంది, స్వతంత్ర అభ్యర్థులు 27 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇదే జిల్లాలో బైంసా మున్సిపాలిటీలో మొత్తం 26 వార్డు స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 24, బిఆర్ఎస్15 స్థానా ల్లో పోటీలో ఉండగా, బిజెపి అ భ్యర్థులు కేవలం 12 స్థానాల్లో మాత్రమే పోటీ పడ్డారు. బైంసా లో బిజెపి కేవలం 12 స్థానాల్లో పోటీ పడడం పలువురిని ఆ శ్చర్య పరిచింది. ఇక్కడ సిట్టిం గ్ ఎమ్మెల్యే కూడా ఉన్నారు. అయితే ఈ బల్దియాని కూడా ఈ సారి కైవసం చేసుకుంటామ ని ఆ పార్టీ నేతలు గంట పతం గా చె బుతున్నప్పటికీ అభ్యర్థు లను తక్కువ స్థానాల్లో రంగం లోకి దింపడం పట్ల పలు అను మానాలు వ్యక్తమయ్యాయి. అ యితే ఇక్కడ స్వతంత్ర అ భ్య ర్థులు దాదాపు 46 మందిరం గంలో ఉన్నారు. ఇతరులు 18 మంది ఉన్నారు. అయితే బిజె పి స్వతంత్ర అభ్యర్థుల పై న మ్మకం పెట్టుకొని తక్కువ మం ది పార్టీ అభ్యర్థులను రంగం లోకి దింపినట్లు తెలుస్తోంది. ఈ బల్ది యాను కైవసం చేసు కోవడానికి బిజెపి ఆచితూచి అడుగు వేస్తున్నట్లు తెలుస్తోం ది. ఇక ఇదే జిల్లాలో మరో ము న్సిపాలిటీ అయిన ఖానాపూ ర్ ఇది కొత్తగా ఏర్పడిన మున్సి పాలిటీ, అతి చిన్న మున్సిపా లిటీ అని కూడా చెప్పవచ్చు. ఇక్కడ కేవలం 12 వార్డులు మాత్రమే ఉన్నాయి. ఈ 12 వార్డులలో కూడా అభ్యర్థులు పోటాపోటీగా ఉన్నారు. ప్రధా న పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ ఎ స్, బిజెపి పార్టీలు 12 మంది చొప్పున తమ అభ్యర్థులను భ రీలోకి దింపగా ఇతరులు 14 మంది, స్వతంత్రులు 16 మం ది అభ్యర్థులు రంగంలో ఉన్నా రు. మొత్తం ఈ ఖానాపూర్ మున్సిపాలిటీలో 56 మంది పోటీ పడ్డారు. ఇదిలా ఉండగా గిరిజన ప్రాంతమైన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బల్ది యాలలో కూడా తమదైన రీతి లో అభ్యర్థులు పోటీపడ్డారు. ఈ జిల్లాలో రెండు మున్సిపాలి టీలు మాత్రమే ఉన్నాయి. ఒక టి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కాగా మరొకటి సిర్పూర్ కాగజ్ నగర్ మున్సి పాలిటీ ఉంది. ఆ సిఫాబాద్ బల్దియాలో అతి త క్కువ మంది అభ్యర్థులు రం గంలో ఉండగా సిర్పూర్ కాగజ్ నగర్ లో మాత్రం అధిక మంది పోటీపడ్డారు. ఆసిఫాబాద్ బల్ది యాలో కేవలం 20 వార్డులకు గాను 19 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాగా 20 మంది బిఆర్ఎస్ పార్టీ నుంచి, బిజెపి నుంచి 18 మంది అభ్యర్థులు భరిలో నిలిచారు. ఇతరులు 15 మంది, స్వతంత్రులు 22 మం ది మొత్తం 94 మంది అ భ్యర్థు లు ఆసిఫాబాద్ బల్ది యాలో పోటీ పడ్డారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 29 మంది, బిఆర్ ఎస్ పార్టీనుంచి 30, బిజెపి నుంచి 30 మంది వార్డు స్థానా లలో పోటీ పడగా ఇతరులు 18 స్వతంత్రులు 23 మంది అ భ్యర్థులు బరిలో నిలిచారు. ఇ క మంచిర్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఒక కార్పొరే షన్ స్థానాలు ఉండగా 4 ము న్సిపాలిటీలకు ఒక కార్పొరేషన్ కు ఎన్నికలు జరిగాయి. అయి తే ఈ జిల్లాలోని బెల్లంపల్లి ము న్సిపాలిటీలో మొత్తం 34 వా ర్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 34 మంది అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీ నుంచి 34 మంది అభ్యర్థులు, బిజెపి నుం చి 20 స్థానాల్లో పోటీ పడ్డారు. ఇతరులు 18 మంది, స్వతం త్రులు 66 మంది ఈ మున్సి పాలిటీ బరిలో ఉన్నారు. ఇది లా ఉండగా ఇదే జిల్లాలో క్యా తన్ పల్లి మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 22మంది, బిఆర్ ఎస్ పార్టీ నుంచి 22 మంది, బిజెపి పార్టీ నుంచి 15 మంది పోటీపడ్డారు. అయితే ఇక్కడ ఇతరులు 19 మంది అ భ్యర్థులు రంగంలో ఉండగా స్వతంత్రులు 35మంది పోటీ పడ్డారు. ఇదే జిల్లాలో చెన్నూర్ మున్సిపాలి టీలలో మొత్తం18 వార్డులకు గాను 18 కాంగ్రెస్, 18 బిఆర్ఎస్, 18 బిజెపి స్థా నాలలో పోటీ చేయగా ఇతరు లు 15 స్థానాల్లో, స్వతంత్రులు 38 మంది పోటీ పడ్డారు. ఇది లా ఉండగా ఇదే జిల్లాలో లక్షె ట్టిపేట మున్సిపాలిటీలలో ఉ న్న మొత్తం 15 వార్డులకు గా ను కాంగ్రెస్ పార్టీ నుంచి 15 మంది, బిఆర్ఎస్ పార్టీ నుంచి 14 మంది, బిజెపి నుంచి 14 మంది అభ్యర్థులు ఎన్నికల బ రిలో ఉండగా ఇతరులు 6, స్వ తంత్రులు 11 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఇక పార్టీలన్నీ మంచిర్యాల కా ర్పొరేషన్ పై ప్రత్యేక ఫోకస్ పె ట్టాయి. మంచిర్యాల మేయర్ స్థానంను ఈసారి తప్పకుండా కైవసం చేసుకోవాలని ప్రధాన పార్టీలు పోటీ పడ్డాయి. ఈ కా ర్పొరేషన్ లో మొత్తం 60 డివి జన్ లు ఉన్నాయి.

తొలివెలుగు
జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..





## కవాసాకి నయా బైకు..
## ప్రారంభ ధర రూ 8.63 లక్షలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 27: ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ కవాసాకి మరో మోటర్‌సైకిల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 2026 వెర్షన్‌గా విడుదల చేసిన ఈ వర్సెస్ 650 బైకు ధరను రూ.8.63 లక్షలుగా నిర్ణయించింది. 649 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో రూపొందించిన ఈ బైకులో లిక్విడ్-కూల్డ్ ట్విని-సిలిండర్ ఇంజిన్‌తో తీర్చిదిద్దిన ఈ బైకు రెండు రంగుల్లో ళంచనున్నది. 66 బీహెచ్‌పీ శక్తినివ్వనున్న ఈ బైకులో ఆరు గేర్లు, డ్యూయల్ 300 ఎంఎం డిస్క్ బ్రేక్, 4.3 ఇంచుల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్‌తో స్మార్ట్‌ఫోన్‌తో కనెక్టింగ్ చేసుకోవచ్చును, యూఎస్‌బీ చార్జింగ్ పాయింట్, ఏబీఎస్, అలాగే విండ్‌స్క్రీన్‌ను ఎటైనా కదిలించుకునే విధంగా డిజైన్ చేసింది.

## ఐపీవోకి జెప్టో




న్యూఢిల్లీ: క్విక్ కామర్స్ సేవల సంస్థ జెప్టో..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. ఇందుకు సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. వాటాల విక్రయం ద్వారా గరిష్ఠంగా రూ.11 వేల కోట్ల నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. వచ్చే ఏడాది మార్కెట్లో లిస్ట్ కానున్న అతి పిన్న వయస్సు కలిగిన స్టార్టప్‌లలో ఇది కూడా ఒకటికానున్నది. ఇప్పటికే మార్కెట్లోకి అడుగుపెట్టిన జోమాటో, స్విగ్గీలకు పోటీగా జెప్టో..ఐపీవోకి రాబోతున్నది. 7 బిలియన్ డాలర్ల విలువ కలిగిన జెప్టో..ఈ ఐపీవో ద్వారా 1.8 బిలియన్ డాలర్లు లేదా రూ.16 వేల కోట్ల నిధులు సమీకరించాలని యోచిస్తున్నది. ఈ అక్టోబర్ నెలలో సంస్థ రూ.3,757 కోట్ల నిధులను సమీకరించింది.

## ఒక్కరోజే రూ.11 వేలు పెరిగిన కిలో వెండి ధర.. లక్షన్నరకు చేరువలో బంగారం



బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వరుసగా రెండో రోజైన శనివారం మరో ఆల్‌టైం హైకి చేరుకున్నాయి. ముఖ్యంగా వెండి ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఇవాళ ఒక్కరోజే కేజీ వెండిపై రూ.11 వేలు పెరిగి రెండున్నర లక్షలు దాటింది. శనివారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2.51 లక్షలకు చేరింది. అటు బంగారం ధరలు కూడా పెరిగాయి. ఇవాళ హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,43,000 పలుకుతోంది. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,32,410కి చేరింది. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ నెలకొనడంతో ధరలు భారీగా పుంజుకుంటున్నాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ఈ ఏడాది ఇప్పటి వరకు తులం బంగారం రూ.63,350 లేదా 80.24 శాతం పెరిగింది. డిసెంబర్ 31, 2024న ధర రూ.78,950గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 50.87 డాలర్లు లేదా 1.13 శాతం ఎగబాకి 4,530.42 డాలర్లు పలికింది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు దూసుకుపోతున్నాయని

### వెండి ఏ 2.52 లక్షలు.. రికార్డు స్థాయిలో

# దూసుకుపోయిన కిలో ధం

**ఒక్కరోజే దాదాపు రూ 20 వేలు పెరిగిన విలువ**




హైదరాబాద్, డిసెంబర్ 27: వెండి వెలుగులు చిమ్ముతున్నది. ఇప్పటికే సామాన్యుడికి అందనంత దూరానికి చేరుకున్న వెండి మరో శిఖరాన్ని అధిగమించింది. రోజుకొక గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్న అతి విలువైన లోహాల ధరలు శనివారం రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో పసిడి, వెండి పరుగులు పెట్టింది. కిలో వెండి దాదాపు రూ.20 వేల వరకు అధికమై రూ.2.52 లక్షలు దాటింది. వెండి చరిత్రలో ఈ మైలురాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. ఈవారంలోనే ఏకంగా రూ.35 వేల వరకు పెరిగినట్టు అయింది. అటు బంగారం కూడా మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.1,44,500 పలికింది. రిటైల్ మార్కెట్లో దూసుకుపోయిన అతివిలువైన లోహాల ధరలు ఇటు ఫ్యూచర్ మార్కెట్లోనూ రికార్డు స్థాయిలో పలికింది. ఈ వారంలో వెండి ధర 15 శాతం ఎగబాకి రూ.2.42 లక్షలకు చేరుకున్నది. పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ అధికంగా ఉండటం వల్లనే ధరలు పుంజుకుంటున్నాయని తెలిపింది. ఎంసీఎక్స్ మార్కెట్లో వెండి వరుసగా ఐదు రోజులుగా పెరుగుతూనే ఉన్నది.వచ్చే ఏడాది మార్చి నెల డెలివరీకిగాను కిలో వెండి రూ.18,210 లేదా 8 శాతం అందుకొని రూ.2.42 లక్షలకు చేరుకోనున్నది. శుక్రవారం గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 50 డాలర్లు లేదా 1 శాతం ఎగబాకి 4,553 డాలర్లు పలికింది. అలాగే ఔన్స్ వెండి 5.51 డాలర్లు లేదా 8 శాతం అందుకొని 79.70 డాలర్లకు చేరుకున్నది. వచ్చే ఏడాది ఔన్స్ వెండి ధర 100 డాలర్లకు చేరుకునే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనావేస్తున్నాయి. వచ్చే ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించే అవకాశం దేశీయ పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ అధికంగా ఉండటం అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఎగబడి కొనుగోళ్లు జరపడం

## నగరాల్లో రిటైల్ స్పేస్‌కు డిమాండ్




న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా టాప్%-%8 నగరాల్లోని షాపింగ్ మాల్స్‌లో రిటైల్ దుకాణ వసతులకు, ప్రధాన వీధుల్లోని రిటైల్ వసతులకు డిమాండ్ పెరుగుతున్నట్టు రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ సంస్థ తెలిపింది. ఈ ఏడాది డిమాండ్ 15 శాతం పెరిగి 9 మిలియన్ చదరపు అడుగులకు (ఎస్ఎఫ్‌టీ) లీజింగ్ చేరుకోవచ్చని అంచనా వెల్లడించింది. రిటైలర్ల నుంచి పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పెరగనున్నట్టు తెలిపింది. 2024లో ఇవే నగరాల్లో రిటైల్ వసతుల లీజింగ్ 7.8 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉన్నట్టు పేర్కొంది. ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. హైదరాబాద్‌తోపాటు చెన్నై, బెంగళూరు, పుణె, ముంబై, ఢిల్లీ%-%ఎన్‌సీఆర్, కోల్‌కతా, అహ్మదాబాద్ నగరాల డేటా ఇందులో ఉంది.

**ప్రముఖ ప్రాంతాల్లో ఇలా..**

టాప్%-%8 నగరాల్లోని ప్రముఖ వాణిజ్య ప్రాంతాల్లో (హై స్ట్రీట్ లొకేషన్లు) ఈ ఏడాది రిటైల్ వసతుల లీజింగ్ 5.4 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉండొచ్చన్నది కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ అంచనా. 2024లో ఇది 5.3 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది. ఇక షాపింగ్ మాల్స్‌లోని రిటైల్ దుకాణాల లీజింగ్ పరిమాణం 3.8 మిలియన్ ఎస్ఎఫ్‌టీకి చేరుకోవచ్చని తెలిపింది. 2023లో ఇది 2.5 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది. 2020లో కరోనా విపత్తు అనంతరం ఒక ఏడాదిలో రిటైల్ వసతుల అధిక లీజింగ్ ఈ ఏడాదే నమోదు కానున్నట్టు, క్యూ4లో (అక్టోబర్%-%డిసెంబర్) కొత్త మాల్స్ అందుబాటులోకి రానున్నట్టు కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఈడీ గౌతమ్ సరాఫ్ తెలిపారు. వచ్చే ఏడాది కూడా రిటైల్ వసతుల సరఫరా (కొత్తవి ప్రారంభం) మెరుగ్గా ఉంటుందని చెప్పారు.

కస్టమర్లు భౌతికంగా చూసి, కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తుండడంతో, ప్రీమియమైజేషన్‌కు అనుగుణంగా రిటైల్ వసతుల విస్తరణ చోటుచేసుకుంటున్నట్టు తెలిపారు. ఈ ఏడాది కొత్త గ్రేడ్%-%ఏ మాల్స్ పూర్తి 0.9 మిలియన్ ఎస్ఎఫ్‌టీకి పరిమితం కావొచ్చని, 2025లో కొత్త డెలివరీలు 4.3 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉండొచ్చని ఈ నివేదిక వెల్లడించింది. మారుతున్న జీవనశైలులు, వినియోగదారుల ప్రాధాన్యతలతో రిటైల్ వసతులకు డిమాండ్ బలంగా కొనసాగుతున్నట్టు భారతి రియల్ ఎస్టేట్ ఎండీ, సీఈవో ఎస్‌కే సన్యాల్ తెలిపారు. పట్టణాల్లో అనుసంధానత రిటైల్ వసతుల డిమాండ్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్టు చెప్పారు.

## కారు మైలేజ్ పెరగాలంటే..

ఇంధన ధరలు రోజు రోజుకు పెరుగుతున్న సమయంలో.. చాలామంది కార్ల కొనుగోలుదారులు ఎక్కువ మైలేజ్ ఇచ్చే కార్లనే కొనుగోలు చేస్తుంటారు. అయితే క్రమంగా కొన్ని రోజులకు మైలేజ్ కొంత తగ్గే అవకాశం ఉంటుంది. ఇలా కాకుండా.. మైలేజ్ పెరగాలంటే వాహనదారులు ఏం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.

**సరైన డ్రైవింగ్**

కారు మైలేజ్‌పై ఎక్కువ ప్రభావం చూపేది డ్రైవింగ్ విధానమే. ఆకాశమత్తుగా వేగం పెంచడం, సడన్ బ్రేక్స్ వేయడం వల్ల ఇంధనం ఎక్కువగా ఖర్చవుతుంది. కాబట్టి స్మూత్‌గా.. ఒక నిర్దిష్టమైన వేగంతో డ్రైవ్ చేయాలి. సాధారణంగా గంటకు 60 కిమీ నుంచి 80 కిమీ వేగం ఉత్తమ మైలేజ్‌కు అనుకూలంగా ఉంటుంది. అంతే కాకుండా.. అవసరం లేనప్పుడు క్లచ్ నొక్కి ఉంచకుండా, సరైన గేర్‌ను ఉపయోగించాలి.

**వాహనాన్ని సక్రమంగా నిర్వహించడం**

వాహనాన్ని ఉపయోగించడం మాత్రమే కాకుండా.. మెయింటెనెన్స్ కూడా సరిగ్గా చేస్తుండాలి. ఇది నిర్లక్ష్యం చేస్తే మైలేజ్ తప్పకుండా తగ్గుతుంది. టైర్ ప్రెషర్ సరిగా లేకపోతే ఇంజిన్‌పై ఎక్కువ భారం పడుతుంది. కాబట్టి కంపెనీ సూచించిన టైర్ ప్రెజర్ మెయింటెనెన్స్ చేయాలి. ఇంజిన్ ఆయిల్, ఎయిర్ ఫిల్టర్, ఫ్యూయల్ ఫిల్టర్ వంటి వాటిని సమయానికి మారుస్తుండాలి.

**అనవసర బరువు వేయొద్దు**

కారులో లోపల లేదా కారు డిక్కీలో అవసరం లేని లగేజ్ ఉంచకూడదు. బరువు పెరిగితే.. ఇంజిన్ పనితీరు ఎక్కువ ఉండాల్సి ఉంటుంది. దీనివల్ల ఇంధనం ఎక్కువ ఖర్చవుతుంది. కాబట్టి అవసరం లేని వస్తువులను తొలగించడం ద్వారా మైలేజ్ కొంత పెంచుకోవచ్చు.

**ఏసీ, ఎలక్ట్రిక్ పరికరాల వినియోయాగం**

కారులో అవసరం లేనప్పుడు ఏసీ ఆపేయాలి. ఏసీ వినియోగం కూడా ఇంధన వినియోగానికి కారణం అవుతుంది. ప్రత్యేకంగా నగరంలో తక్కువ వేగంతో డ్రైవ్ చేస్తున్నప్పుడు %ూజ% వాడకం

# ఎకానమీకి దేశీ డిమాండ్ దన్ను


### సమన్వయంతో కూడిన చర్యలు
### పటిష్టంగా భారత ఆర్థిక వ్యవస్థ
### ఆర్‌బీఐ బులెటిన్ వెల్లడి



ముంబై: సమన్వయంతో కూడిన ద్రవ్య, పరపతి-నియంత్రణ విధానాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థ పనితీరు బలంగా కొనసాగడానికి సాయపడినట్టు ఆర్‌బీఐ తాజా బులెటిన్ పేర్కొంది. అయితే వెలుపలి రిస్కుల నుంచి దేశ ఆర్థిక వ్యవస్థకు పూర్తి రక్షణ లేకపోవడాన్ని గుర్తు చేసింది. స్థూల ఆర్థిక మూలాలు, ఆర్థిక సంస్కరణలపై ప్రత్యేక దృష్టి కొనసాగించడం సామర్థ్యాలు, ఉత్పాదకత పెంపునకు సాయం చేస్తుందని.. వేగంగా మారిపోతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లోనూ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా నిలబడేందుకు దారితీస్తుందని పేర్కొంది. 2025లో అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో టారిఫ్‌లతో నెలకొన్న అసాధారణ మార్పును ప్రస్తావించింది. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థ, వాణిజ్యంపై ఈ ప్రభావం ఎంతమేర ఉంటుందన్న దానిపై స్పష్టత లేదంటూ.. అంతర్జాతీయ వృద్ధి అవకాశాలపై మాత్రం ప్రభావం ఉంటుందని పేర్కొంది.

**పటిష్టంగా దేశీ డిమాండ్**

దేశీయంగా బలమైన డిమాండ్ మద్దతుతో 2025%-%26లో క్యూ2లో (సెప్టెంబర్ త్రైమాసికం) భారత ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని నమోదు చేసినట్టు ఆర్‌బీఐ బులెటిన్ తెలిపింది. నవంబర్ నెలకు సంబంధించి కీలక సంకేతాలు సైతం డిమాండ్ బలంగా ఉండడాన్ని సూచిస్తున్నట్టు పేర్కొంది. ద్రవ్యోల్బణం ఇప్పటికీ కనిష్ట స్థాయిలోనే కొనసాగుతుండడాన్ని గుర్తు చేసింది. 2025 ఏప్రిల్%-%అక్టోబర్ మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) గతేడాది ఇదే కాలంతో పోల్చితే అధికంగా ఉన్నట్టు తెలిపింది. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పీఐ) మాత్రం ప్రతికూలంగా ఉన్నట్టు తెలిపింది. భారత్%-%యూఎస్ మధ్య వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితులు, అధిక వ్యాల్యూషన్ల వద్ద ఎఫ్‌పీఐల అమ్మకాలు చేస్తున్నట్టు పేర్కొంది. ఇది రూపాయి విలువను సైతం ప్రభావితం చేస్తున్నట్టు తెలిపింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు ఆర్‌బీఐ అక్టోబర్‌లో 11.87 బిలియన్ డాలర్లు వెచ్చించినట్టు వెల్లడించింది.



# ప్యారడైజ్ వచ్చేది ఆరోజే!

ముందు ప్రకటించిన తేదీలో కాకుండా, వేరే తేదీలో విడుదల కావడం సినిమాలకు పరిపాటే. ఇప్పుడు ఆ జాబితాలో నాని 'ది ప్యారడైజ్' సినిమా కూడా చేరింది. గతంలో ఈ సినిమాను ఈ ఏడాది మార్చి 26న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అయితే.. మారిన సమీకరణాలు, ఆ సమయంలో విడుదల కానున్న సినిమాలు, 'ది ప్యారడైజ్' సినిమా షూటింగ్ ప్రోగ్రెస్.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఈ సినిమాను ఆగస్ట్ 21కి వాయిదా వేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ గురువారం మేకర్స్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నది. నాని ఇంట్రడక్షన్ సాంగ్‌ని వందమంది డ్యాన్సర్లతో భారీ సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. నాని పాత్రలోని రా ఎనర్జీకి సరిపోయేలా హై ఓల్టేజ్ బీట్‌తో అనిరుథ్ ఈ పాటను స్వరపరిచారని, సుధన్ మాస్టర్ కొరియోగ్రఫీ ఈ పాటకు హైలైట్ అనీ మేకర్స్ తెలిపారు. బ్లాక్‌బస్టర్ 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో 'ది ప్యారడైజ్'పై అంచనాలు భారీగా ఉన్నాయి. శ్రీవెంకటేశ్వర సినిమాస్ పతాకంపై చెరుకూరి సుధాకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబు విలన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. సంపూర్ణేష్‌బాబు, రాఘవ్ జుయల్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సీహెచ్ సాయి.



# ఇది అరుదైన కలయిక

'ఇందులో నా పాత్ర పేరు మిత్ర. తను సరదాగా ఉండే మధ్యతరగతి అమ్మాయి. బాగా మాట్లాడుతుంది. అనుకున్నది చేసేస్తుంది. కొత్తగా ఆలోచిస్తుంది. జాబ్ కోసం చెన్నై వస్తుంది. ఇందులో 'చెప్తా చెప్తా..' అనేది నా ఊతపదం. సినిమా పూర్తయ్యేలోపు ఈ మాట చాలాసార్లు వింటారు. దర్శకుడు అశ్విన్ నా పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారు' అని మానస వారణాసి పేర్కొన్నది. సంతోష్ శోభన్‌కు జోడీగా ఆమె నటించిన రొమాంటిక్ లవ్‌స్టోరీ 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకుడు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందింది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో మాసన వారణాసి విలేకరులతో ముచ్చటించారు. 'ఆడిషన్ కోసం ఈ టీమ్‌ని కలిశాక, మూవీ మేకింగ్ పట్ల వీరెంత ప్యాషన్‌తో ఉన్నారో తెలిసింది. ఇది రొటీన్ ప్రేమకథ కాదు. మిత్ర, శివల ప్రపంచాలు వేరు. వారి లక్ష్యాలు వేరు. వేరే వేరే ప్రాంతాల నుంచి చెన్నై వస్తారు. అసలు ఇలాంటి జంట కలవడమే అరుదైన విషయం. సంతోష్ మంచి కోస్టార్. సినిమా పట్ల తనకు చాలా ప్యాషన్ ఉంది. తను పట్టుదలగా నటిస్తుంటే పక్కన వాళ్లకు కూడా ఎనర్జీ వస్తుంది. ఇందులో నేను బాగా చేశానంటే కారణం ఓ విధంగా సంతోష్ శోభనే' అని తెలిపింది.



# మరో బంపర్ ఆఫర్ అందుకున్న మృణాల్ ఠాకూర్

మంచి ఫేమ్ అండ్ మార్కెట్ అందుకోవడం అనేది హీరోయిన్స్‌కి అంత సాధ్యం అయిన విషయం కాదు. అందులోను హీరోయిన్ ల కెరీర్ ఇండస్ట్రీలో చాలా తక్కువ కాలం ఉంటుంది. ఎంట్రీ ఇచ్చిన కొన్నేళ్లలోనో, లేదా రెండు మూడు సినిమాల తర్వాతనో వారి కెరీర్ కి బ్రేక్ పడుతుంది. కానీ ఇంకొందరు మాత్రం జస్ట్ ఒక సినిమాతోనే తిరుగులేని ఆదరణ అందుకుని. జనాలకు చాలా దగ్గరైపోతారు. అలాంటి హీరోయిన్స్‌లో మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. కెరీర్ ఆరంభంలో బాలీవుడ్ సినిమాలో చాలా చిన్న చిన్న పాత్రలు, సీరియల్స్ చేసుకుంటూ ఉండేది మృణాల్. అక్కడ నుంచి మన తెలుగు సినిమాలోకి 'సీతారామం' తో ఎంట్రీ ఇచ్చి సీత గా చెరగని ముద్ర వేసుకుంది. తన అందంతో హోమ్లీగా కనిపించినప్పటికి, తదుపరి చిత్రాలల్లో తనలోని హాట్ యాంగిల్ ని కూడా చూపించింది. ప్రస్తుతం ఈ అమ్మడు చేతిలో వరుస ప్రాజెక్ట్ లు ఉన్నాయి.అయితే తాజాగా మృణాల్ మరో బిగ్ ఆఫర్ ని పట్టేసినట్టుగా సినీ వర్గాల్లో టాక్. అది కూడా హిందీలో ఓ క్రేజీ సీక్వెల్ లో నటిస్తోందట. ఇంతకి ఏంటా మూవీ అంటే. 2012 లో అజయ్ దేవగన్ హీరోగా చేసిన 'సన్నాఫ్ సర్దార్' మూవీ అంత చూసే ఉంటారు. ఇది ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన 'మర్యాద రామన్న' సినిమాకి రీమేక్ గా హిందీలో తెరకెక్కించారు. అయితే ఈ సినిమాకి తెలుగులో ఎలాంటి సీక్వెల్ లేనప్పటికీ హిందీలో మాత్రం సీక్వెల్‌ని ప్రకటించారు. కాగా ఇందులో మృణాల్ హీరోయిన్ గా ఆఫర్ అనుకున్నట్టుగా బాలీవుడ్ వర్గాల సమాచారం. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ప్రజంట్ మృణాల్ తెలుగులో అడివి శేష్ సరసన 'డెకాయిట్' అనే సినిమా చేస్తుండగా, హిందీలో కూడా బిజీగా మారింది.



# నాగబంధం కోసం..

1750 నేపథ్యంలో మైథలాజికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న చిత్రం 'నాగబంధం'. విరాట్‌కర్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 15న మహాశివరాత్రి సందర్భంగా అగ్ర హీరో మహేష్‌బాబు టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. 1750 నాటి ఈ కథలో నాగబంధం సంప్రదాయంతో ముడిపడి ఉన్న పురాతన రహస్యాలను అద్భుతంగా ఆవిష్కరించారని, విజువల్స్ కట్టిపడేస్తాయని, వెండితెరపై ప్రేక్షకులు ఓ సరికొత్త ప్రపంచాన్ని వీక్షించిన అనుభూతికి లోనవుతారని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్, సంగీతం: అభే, జునైద్ కుమార్, నిర్మాతలు: కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: అభిషేక్ నామా.